
Social Axiom Foundation

బాలలపై జరిగే సెక్సువల్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడే బాలలు

# ప్రాజెక్ట్ కాకా (CACA)

## పేరెంట్ టీచర్ బుక్‌లెట్

పిల్లల దుర్వినియోగానికి వ్యతిరేకంగా మీకు మరియు మీ బిడ్డకు సాధికారత కలిగించడం మరియు పిల్లలను సంతోషంగా, ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉండేలా చూడడానికి.




ఈ బుక్‌లెట్‌ను **www.projectcaca.org** నుండి ఇంగ్లీష్, హిందీ మరియు ప్రాంతీయ భాషలలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

TEL



పార్టనర్

CSJ Counsel to Secure Justice | Fortis | edusynergies

వివిధ రకాల మద్దతుతో :

స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ – **SLSA** (రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ) మరియు స్టేట్ కమీషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ – **SCPCR** (బాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర కమిషన్).

www.projectcaca.org

***BLUE-TEL-01***

## విషయసూచి


1. ఈ కంపానియన్ బుక్‌లెట్‌ను ఎవరు చదవాలి**?** 01
2. స్కూల్ యొక్క సేఫ్టీ పాలసీ 01
3. కాకా (**CACA)** సేఫ్టీ వర్క్ బుక్స్ 02
4. బాలల హక్కులు 03
5. కమీషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్ (బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ యాక్ట్) 03
6. జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్) యాక్ట్ **– JJ** యాక్ట్ (బాలల న్యాయ (పరిరక్షణ మరియు భద్రత) యాక్ట్ **– JJ** యాక్ట్) 04
7. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ **– POCSO (**పోక్సో) 06
8. పోక్సోఇ–బాక్స్ 09
9. నేషనల్ సెక్స్ అఫెండర్ రిజిస్ట్రీ – **NDSO (**జాతీయ సెక్సువల్ అపరాధ రిజిస్ట్రార్ కార్యాలయం**)** 10
10. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ **– NALSA (**జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ) 11
11. కాకా (CACA) సేఫ్టీ వర్క్ బుక్‌లలో చేర్చబడిన ప్రభుత్వ లోగోలు/విధానాలు/పథకాలు 12



పబ్లిష్డ్ బై: ఎడ్యుసినర్జీస్ ఫర్ సోషల్ యాక్సియం ఫౌండేషన్ (SAF)

ప్రింటెడ్ బై: రెప్రో ఇండియా లిమిటెడ్


డిస్‌క్లెయిమర్ – ఈ బుక్‌లెట్ అర్హతగల నిపుణుల సలహాకు ప్రత్యామ్నాయం కాదు. వివిధ చట్టాల యొక్క విషయాలు మరియు నిబంధనలు పాఠకుల ప్రయోజనం కోసం సరళీకృతం చేయబడ్డాయి. ఈ బుక్‌లెట్ ఏ చట్టానికి ప్రత్యామ్నాయం కాదు.


© కాపీరైట్ 2021, SAF సోషల్ ఆక్సియం ఫౌండేషన్. ఆల్ రైట్స్ రిజర్వ్డ్.

## 1. ఈ కంపానియన్ (సహకార) బుక్‌లెట్‌ని ఎవరు చదవాలి?

ఈ బుక్‌లెట్ అనేది స్కూల్ సేఫ్టీ పాలసీ ప్రకారం బాలలకు బోధించే కాకా (CACA) సేఫ్టీ వర్క్‌బుక్స్ కు సహకారిగా ఉంటుంది. ఈ వర్క్‌బుక్స్ అనేవి ప్రాజెక్టులో ప్రధానమైన భాగం. అదనంగా, ఈ ప్రాజెక్ట్ స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సహాయక సిబ్బంది కోసం సహకార బుక్‌లెట్స్ మరియు వర్క్‌షాప్లను కలిగి ఉంటుంది. ఈ సేఫ్టీ వర్క్‌బుక్స్ మన బాలలకు వారి హక్కులు (బాలల హక్కులు), లింగ సమానత్వం, మరియు బాలలపై వేధింపుల గురించి బోధిస్తాయి. ఈ వర్క్‌బుక్స్ బాలలపై జరిగే వేధింపుల నివారణపై దృష్టి పెడతాయి. అలాగే వ్యక్తిగత భద్రతతో పాటు, ఈ వర్క్‌బుక్స్ ఆరోగ్యం మరియు పరిశుభ్రతను తెలియజేస్తాయి. బాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తాత–అమ్మమ్మలు, సహాయక సిబ్బంది ఈ వర్క్‌బుక్స్‌లో వివిధ పాత్రలలో కనిపిస్తారు. తల్లిదండ్రుల సహకారం లేకుండా బాలలు ఈ వర్క్‌బుక్స్‌ని అర్థం చేసుకోలేరు. సేఫ్టీ వర్క్‌బుక్స్ ప్రకారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సహాయక సిబ్బంది తమను తాము ట్యూన్ చేసుకోవడానికి మాన్యువల్స్ ఇంగ్లీష్, హిందీ మరియు వివిధ ప్రాంతీయ భాషలలో లభిస్తున్నాయి.

> ఈ సహకార బుక్‌లెట్ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కోసమే. అయితే, బాలలను పట్టించుకునే వారెవరైనా ఈ బుక్‌లెట్‌ను చదవడానికి ఆసక్తిని చూపుతారు. అంతిమంగా బాలలు సంతోషంగా, ఆరోగ్యకరంగా మరియు సురక్షితంగా ఉండాలనేది మనం అందరం కోరుకుంటున్నాము.

## 2. స్కూల్ యొక్క సేఫ్టీ పాలసీ

కమిషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు, స్కూల్ బోర్డ్స్, సుప్రీమ్ కోర్ట్ మరియు హైకోర్ట్ మొదలగునవి జారీ చేసిన, ప్రతి స్కూల్ అనుసరించాల్సిన వివిధ భద్రతా మార్గదర్శకాలు, నియమాలు మరియు సర్క్యులర్స్ ను ప్రాజెక్ట్ కాకా (CACA) అనుసరిస్తుంది. ప్రతి స్కూల్ తన విద్యార్థుల భద్రత కోసం ఈ క్రింది కేటగిరీలను సిద్ధం చేసుకోవాలి.

స్కూల్ బాలల భద్రత కోసం క్రింది కేటగిరీలు

1. మౌలిక సదుపాయాలు | 2. ఆరోగ్యం | 3. రవాణా | 4. విద్యార్థి భద్రతా విధానం 5. వ్యక్తిగత, సామాజిక, భావోద్వేగ మరియు సెక్సువల్ భద్రత 6. రిపోర్టింగ్ మరియు ప్రతిస్పందన విధానం 7. అత్యవసర స్థితిలో సంసిద్ధత మరియు విపత్తు నిర్వహణ | 8. సైబర్ సేఫ్టీ

SAF Social Axiom Foundation

ప్రాజెక్ట్ కాకా (CACA) బాలలను దృష్టిలో పెట్టుకొని బాలలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు, అలాగే సహాయక సిబ్బందికి పైన పేర్కొన్న భద్రతా సంబంధిత కేటగిరీలపై చేతనాన్ని, సాధికారతను కలిగిస్తుంది, అలాగే వారికి బోధిస్తుంది. బాలల హక్కులు, లింగ సమానత్వం మరియు బాలలపై వేధింపులకు సంబంధిత విద్యాపరమైన, చట్టపరమైన మరియు మానసిక అంశాలను ఈ ప్రాజెక్ట్ తెలియజేస్తుంది.

## 3. కాకా (**CACA**) సేఫ్టీ వర్క్బుక్స్

బాలలపై సెక్సువల్ వేధింపులకు వ్యతిరేకంగా బాలలలో సాధికారత కలిగించే చిన్న కార్టూన్ చిత్రం 'కోమల్'. దీనిని ఎన్జిఓ-చైల్డ్‌లైన్ ఇండియా ఫౌండేషన్ భారత ప్రభుత్వ సహకారంతో తయారు చేసింది. కోమల్, ఇతర అమ్మాయిల వలే ఒక 7 సంవత్సరాల అమ్మాయి, దురదృష్టవశాత్తు, ఆమె తన పొరుగువానిచే వేధింపుకు గురైంది. ఈ చిత్రం బాలలకు సురక్షిత-అసురక్షిత స్పర్శ గురించి నేర్పుతుంది, తద్వారా వారు తమను తాము రక్షించుకోగలుగుతారు. కోమల్ ఫిల్మ్ ఆధారంగా కాకా (CACA) సేఫ్టీ వర్క్బుక్స్ రూపొందించబడినవి. అవి చిత్రానికి సంబంధించిన వివిధ భద్రతా విధానాలను బాలల వయస్సుకి తగినవిధంగా మరియు ప్రగతిశీల పద్ధతిలో బోధిస్తారు:




సురక్షిత-అసురక్షిత స్పర్శ
రహస్యాలు
నమ్మదగిన పెద్దవారు
ఇది మీ తప్పు కాదు
చెప్పడం
బాలల హెల్ప్‌లైన్ నంబరు 1098
అనిశ్చితంగా ఉండటం మొదలైనవి.

స్కూల్లోని బాలలకు ఈ చిత్రం చూపించబడుతుంది. తల్లిదండ్రులు, తాత-అమ్మమ్మలు, స్కూల్ ఉపాధ్యాయులు మరియు సహాయక సిబ్బంది కూడా దీనిని చూడాలి. ఈ చిత్రం ఆంగ్లము, హిందీ మరియు వివిధ భాషలలో లభిస్తుంది. 'కోమల్ చైల్డ్‌లైన్' మరియు మీ భాష అయిన తమిళం, హిందీ మొదలైనవి టైప్ చేయడం ద్వారా దీన్ని యూట్యూబ్ - ఇంటర్నెట్‌లో సులభంగా శోధించవచ్చు.

ఈ వర్క్బుక్స్ ఓ ముగ్గురు మంచి స్నేహితుల సంబంధిత ఒక కథానిక: ఒక బాలిక – సనా; ఒక బాలుడు – అర్పిత్, మరియు ఒక పులి, పోక్సో. ఈ ముగ్గురు కూడా క్లాస్మేట్స్.






సర్వే 2007 – మినిస్ట్రీ ఆఫ్ వుమన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ (MW&CD), భారత ప్రభుత్వం: ప్రతి ఇద్దరు బాలలలో ఒకరు, అది అబ్బాయి అయినా లేదా అమ్మాయి అయినా కావచ్చు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రకాల సెక్సువల్ వేధింపులను ఎదుర్కొంటున్నారు. బాలురు కూడా సెక్సువల్ వేధింపులకు సమానంగానే గురవుతున్నారు. చాలా సందర్భాలలో, వేధింపుకు పాల్పడేవాడు అపరిచితుడు కాదు, వేధింపుకి గురిచేసే వాడు, బాలలకు తెలిసిన ఒక వ్యక్తియే.

## 4. బాలల హక్కులు

18 ఏళ్లలోపు వారిని చైల్డ్ (జువెనైల్) అని అంటారు. మిగతా వ్యక్తులందరినీ వయోజనులు అంటారు. పెద్దల మాదిరిగానే బాలలు కూడా పౌరులే. భారత రాజ్యాంగంలో ఉన్న అన్ని పౌర హక్కులు వారికి వర్తిస్తాయి. వారికి కొన్ని ప్రత్యేక హక్కులు కూడా ఉన్నాయి:

బాలలకు వారి హక్కుల గురించి తెలుసుకునే హక్కు ఉంది.
బాలలకు మంచి విద్య పొందే హక్కు ఉంది.
బాలలకు మంచి ఆరోగ్య సంరక్షణ పొందే హక్కు ఉంది.
బాలలకు మంచి ఆహారాన్ని పొందే హక్కు ఉంది.
ఆర్థిక మరియు సెక్సువల్ వంటి దోపిడీ నుండి రక్షించబడే హక్కు బాలలకు ఉంది.
మొదలైనవి.

బాలల హక్కుల ఆధారంగా అనేక చట్టాలు మరియు ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. సేఫ్టీ వర్క్‌బుక్స్ వాటి గురించి మన బాలలకు తెలియజేస్తాయి. గుర్తుంచుకోండి, బాలలు తమ హక్కులను పొందేలా చూడటం ప్రతి వయోజనుని యొక్క బాధ్యత.

## 5. కమీషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్ (బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ యాక్ట్)

NCPCR
NATIONAL COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS

బాలల హక్కుల పరిరక్షణ యాక్ట్ (2005) నేషనల్ కమీషన్–NCPCR మరియు స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్– రైట్స్ SCPCR ఈ యాక్ట్ కింద ఏర్పడినవి. బాలల హక్కులు మరియు సంబంధిత చట్టాల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత కమీషన్లదే. ప్రతి కమీషన్‌కు ఒక చైర్మన్ నాయకత్వం వహిస్తారు. బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసులపై వచ్చిన ఫిర్యాదులను విచారించడం మరియు తగిన చర్యలు తీసుకోవడం కోసం పోలీసు వంటి తగిన అధికారుల దృష్టికి తీసుకురావడం వంటి అనేక విధులు ఈ కమీషన్‌లలో ఉన్నాయి. ఎలాంటి ఫిర్యాదు స్వీకరించకపోయినా దానిని సుయో మోటో (స్వీయ) విచారణగా తీసుకోవచ్చు.

Social Axiom Foundation

## 6. జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్) యాక్ట్ – **JJ** యాక్ట్ (బాలల న్యాయ (పరిరక్షణ మరియు భద్రత) యాక్ట్ – **JJ** యాక్ట్)

ఈ యాక్ట్ భారతదేశం అంతటా వర్తిస్తుంది. ఇది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాలలను వ్యక్తులుగా నిర్వచిస్తుంది. ఇది A మరియు B అనే రెండు కేటగోరీలకు చెందిన బాలలతో వ్యవహరిస్తుంది:

కేటగిరీ A: చట్టాన్ని ఉల్లంఘించే బాలలు (చట్టాన్ని విభేదించే బాలలు).

కేటగిరీ B: శిశువుల మాదిరిగా సంరక్షణ, భద్రత, ఆదరణ, అభివృద్ధి మరియు పునరావాసం అవసరమయ్యే బాలలు:

- ఇల్లు లేదా నివాస స్థలం లేనివారు – అనాథలు, దిక్కుమాలినవారు మొదలైనవి;
- మానసిక లేదా శారీరక వికలాంగులు మరియు వారిని సరిగా చూసుకొనేవారు ఎవరూ లేకపోవటం;
- వివాహ వయస్సు రాకముందే వివాహం చేసుకునే ప్రమాదం ఉంది మరియు అలాంటి వివాహానికి తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులే బాధ్యత వహించే అవకాశం ఉంది;

> కేటగిరి A లోని ఒక బిడ్డ కూడా కేటగిరి B లోకి రావచ్చు. ఉదాహరణకు, చట్టాన్ని విభేదించే అనాథ.

చైల్డ్ వెల్ఫేర్ కమిటీస్

బాలల సంరక్షణ, భద్రత, చికిత్స, అభివృద్ధి మరియు పునరావాసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీస్ జాగ్రత్త తీసుకొంటాయి మరియు తగిన ఏర్పాట్లు చేస్తాయి. **CWC** లో ఒక చైర్మన్ మరియు మరో నలుగురు సభ్యులు ఉంటారు. సభ్యులలో కనీసం ఒకరు స్త్రీ, మరొకరు బాలలకు సంబంధించిన విషయాలలో నిపుణులు.

- ✓ బాలలతో సహా ఎవరైనా ఆమె/అతను తన యంతటగా **CWC** ముందు బాలలను హాజరుపరచవచ్చు.
- ✓ పిల్లలతో సహా ఎవరైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కి కాల్ చేయవచ్చు

జువెనైల్ జస్టిస్ బోర్డ్– JJB

చట్టాన్ని ఉల్లంఘించే బాలలను (నేరస్థులు అని పిలవరు) జువెనైల్ జస్టిస్ బోర్డు–JJB ముందు హాజరుపరచి విచారిస్తారు మరియు పెద్దలకు వర్తించే సాధారణ కోర్టులో మాత్రం కాదు. JJBలో ఒక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మరియు ఇద్దరు సామాజిక కార్యకర్తలు ఉంటారు, వీరిలో కనీసం ఒక మహిళ కూడా ఉంటుంది. చట్టాన్ని ఉల్లంఘించే బాలల విషయంలో JJB విచారణ (ట్రయల్ కాదు) నిర్వహిస్తుంది మరియు JJ యాక్ట్ ప్రకారం ఆర్డర్లను జారీ చేస్తుంది. గుర్తుంచుకోండి, బాలలను ఎప్పుడూ ఒక పోలీసు లాక్అప్ లేదా జైలులో ఉంచరాదు. ఒక పిల్లవాడు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాడు అలాగే వానికి సంరక్షణ మరియు భద్రతా కూడా అవసరం అని JJB తెలుసుకున్నప్పుడు, పిల్లవాన్ని CWC కి సూచించవచ్చు. గుర్తుంచుకోండి, జరిగే దొంగతనం, దౌర్జన్యం, హత్య వంటి అన్ని రకాల నేరాలకు పాల్పడే బాలలకు సంబంధించి JJB వ్యవహరిస్తుంది.

స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్– **SJPU**

పిల్లల వ్యవహారాలు చూసే పోలీసులు వేరేగా ఉంటారు. వారిని స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ (SJPU) అని అంటారు. CWC, SJPU మరియు JJB జిల్లాల వారీగా ప్రత్యేకంగా JJ యాక్ట్ కింద పిల్లల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా, ప్రతి పోలీసు స్టేషన్లో పిల్లలతో వ్యవహరించడానికి ప్రత్యేక పోలీసు సంక్షేమ అధికారి ఉంటారు.

**JJB** ఆర్డర్లు

JJB, బాలలు పాల్పడే వివిధ రకాల నేరాలకు గాను, ఒక పిల్లవానికి ఈ క్రింది రకాల ఆర్డర్లను జారీచేయవచ్చు:

- సలహా లేదా హెచ్చరిక పొందిన తర్వాత ఇంటికి వెళ్ళడానికి
- గ్రూప్ కౌన్సెలింగ్లో పాల్గొనడానికి
- సామాజిక సేవలో పాల్గొనడానికి
- జరిమానా చెల్లించడానికి
- ప్రొబేషన్ సమయంలో సంరక్షకుని/ తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండేలా విడుదల చేయబడటానికి.
- పునరావాస సేవలను అందించే 'స్పెషల్ హోమ్' కు పంపాలి, కానీ మూడు సంవత్సరాలకు మించకూడదు.
- డీ–ఎడిక్షన్ కేంద్రానికి పంపడానికి.

* స్పెషల్ హోమ్ అనేది ఒక పునరావాస కేంద్రం. స్పెషల్ హోమ్లో బాలలు స్కూల్, వృత్తిపరమైన శిక్షణ మొదలైన వాటికి హాజరుకావచ్చు.

ప్రభుత్వ సేవలు, పాస్పోర్ట్ దరఖాస్తు మొదలైన వాటి విషయంలో భవిష్యత్తులో అనర్హతావేటు వేసేందుకు పోలీసులు ఏ బాలల యొక్క రికార్డును ఆపుచేయలేరు.

SAF Social Axiom Foundation

చైల్డ్ కోర్టు (బాలల న్యాయస్థానం)

16 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలలను హత్య వంటి ఘోరమైన నేరానికి పాల్పడి, JJB ముందు హాజరుపరచబడినప్పుడు, బాలలలో పెద్దవానికి ఉండే మానసిక సామర్థ్యం ఉందా అనేది JJB పరిశీలిస్తుంది. ఒక పెద్దవాని వలే బాలలకి మానసిక సామర్థ్యాలు ఉన్నాయని JJB నిర్ధారిస్తే, అప్పుడు ఆ బాలలను చైల్డ్ కోర్టుకి పంపుతుంది. బాలల మానసిక సామర్థ్యంపై చైల్డ్ కోర్టు JJBతో అంగీకరించవచ్చు లేదా అంగీకరించకపోవచ్చు. చైల్డ్ కోర్టు JJBతో అంగీకరిస్తే, బాలలను పెద్దవారిగా పరిగణిస్తుంది, మరియు చైల్డ్ కోర్టు విచారణ ప్రారంభిస్తుంది. ఏదేమైనా, ఏ బాలలకు కూడా ఏ నేరానికి సంబంధించి అయినా జీవితఖైదీగా జైల్లో ఉంచడం లేదా మరణదండన విధించడం వంటివి చేయరాదు. చైల్డ్ కోర్టు JJBతో విభేదిస్తే, బాలలను పెద్దవానిగా పరిగణించకుండా చైల్డ్ కోర్టు ఇంతకు ముందు పేర్కొన్న "JJB ఆర్డర్లు' ను జారీ చేస్తుంది.

## 7. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ – POCSO (పోక్సో)

18 ఏళ్లలోపు ఉన్న ప్రతి ఒక్కరినీ సెక్సువల్ నేరాల బారిన పడకుండా రక్షించడానికి 2012 లో ఈ యాక్ట్ రూపొందించబడింది. భారతదేశం అంతటా POCSO (పోక్సో) వర్తిస్తుంది. POCSO (పోక్సో) లో నిర్వచించబడిన నేరాలు లింగ–తటస్థమైనవి. 2019 లో ఈ చట్టాన్ని సవరించి మరింత కఠినతరం చేశారు.

ముఖ్యమైన లక్షణాలు:

- నిందితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి.
- బాలలపై జరిగే సెక్సువల్ వేధింపులకు సంబంధించి పోలీసులకు నివేదించాలి. రిపోర్ట్ చేయకపోవడం ఒక నేరమే అవుతుంది. పోలీసు అధికారి FIR (ఎఫ్ఐఆర్) నమోదు చేయడానికి నిరాకరించడం కూడా నేరమే. నివేదించకపోతే 0 నుండి 6 నెలల వరకు జైలు శిక్ష మరియు/ లేదా జరిమానా విధించవచ్చు.
- బాలలకు అనుకూలమైన మరియు వేగంగా తీర్పునిచ్చే జిల్లా వారీగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కోర్టులు సెక్సువల్ వేధింపులకు గురైనవారితో ప్రత్యేకంగా వ్యవహరిస్తాయి. ఈ కోర్టులలో విచారణ రహస్యంగా జరుపబడుతుంది. బాలలను ఏవిషయంలో కూడా నిందితులతో సంపర్కంలో ఉంచరాదు.
- పిల్లవాని సమ్మతి చెల్లుబాటు అయ్యే ఒక ప్రత్యుత్తరంగా పరిగణించబడదు.
- బాధితులు పరిహారం అందించబడతారు.

నేరాలలో రకాలు

POCSO (పోక్సో) యాక్ట్ క్రింద నిర్వచించిన విధంగా ఒక యాక్ట్ యొక్క కమిషన్ ఉద్దేశం ప్రకారం సెక్సువల్ స్వభావంగా నిర్ధారించబడినప్పుడు మాత్రమే బాలలపై జరిగే సెక్సువల్ వేధింపుల యొక్క వివిధ నేరాలు వర్తిస్తాయి. ఉదాహరణ: ఒక కిండర్ గార్టెన్ విద్యార్థి అయిన చిన్న పిల్లవానికి అయిష్టత ఉన్నప్పటికీ మురికి అయిన బట్టలు మార్చే పనిమనిషి POCSO (పోక్సో) యాక్ట్ పరిధిలోకి రాదు. 'ఉద్దేశం' అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం ఏమియూ లేదు. కోర్టు ముందు కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులు సెక్సువల్ ఉద్దేశం ఉండటాన్ని లేదా లేకపోవడాన్ని సూచిస్తాయి.

ఈ చట్టాన్ని ఈ క్రింది ఏడు కేటగిరీలుగా A నుండి G వరకు విభజించవచ్చు.

A. సెక్సువల్ వేధింపు

B. సెక్సువల్ దాడి

C. తీవ్రమైన సెక్సువల్ దాడి

D. బలాత్కార సెక్సువల్ దాడి

E. తీవ్రమైన బలాత్కార సెక్సువల్ దాడి

F. పోర్నోగ్రాఫిక్ ప్రయోజనాల కోసం బాలలను ఉపయోగించడం

G. ప్రోత్సాహం

A. సెక్సువల్ హరాస్మెంట్: ఇందులో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం, రహస్యంగా పెంబడించడం, అశ్లీల చిత్రాలు/ సందేశాలను పంపడం, గుప్త భాగాలను చూపించడం వంటి శారీరక స్పర్శలు లేని నేరాలు ఉంటాయి.
శిక్ష: 0 నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు/ లేదా జరిమానా.

B. సెక్సువల్ అసాల్ట్: ఇందులో శారీరకంగా తాకడం వంటి నేరాలు ఉంటాయి, కాని స్పర్శ అనేది బాలల యొక్క గుప్త భాగాలను తాకడం లేదా బాలలను వేరొకరి గుప్త బాగాలను తాకేలా చేయడం నాన్–పెనట్రేటివ్ వంటివి.
శిక్ష: 3 నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా కూడా.

C. *ఎగ్రవేటేడ్ సెక్సువల్ అసాల్ట్స్ (E కేటగిరీ తర్వాత బాక్స్ లోని సమాచారం చూడండి)

D. పెనట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్: బాలల యొక్క నోరు, గుదద్వారాలు (నోరు మరియు/ లేదా నడుము క్రింద ఏదైనా భాగం) లోకి ఏదైనా ఒక ద్రవ్యాన్ని/ శారీరక భాగాన్ని చొప్పించడం.

శిక్ష:

**a.** 10 సంవత్సరాల నుండి జీవిత ఖైదు మరియు జరిమానా కూడా.

**b.** ఒకవేళ పిల్లవాడు 16 సంవత్సరాల లోపు ఉంటే, 20 సంవత్సరాల జైలు శిక్ష నుండి జీవిత ఖైదు మరియు జరిమానా.

**E**. *ఎగ్రవేటెడ్ పెనట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్: (క్రింది బాక్సు నందు సమాచారాన్ని చూడండి)

SAF Social Axiom Foundation

*ఎగ్రవేటెడ్ అసాల్ట్స్

సెక్సువల్ మరియు పెనట్రేటివ్ అసాల్ట్స్ ని ప్రత్యేకంగా ఎగ్రవేటేడ్ సెక్సువల్ అసాల్ట్ మరియు పెనట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ గా నిర్వచించారు. ఒక సెక్సువల్ అసాల్ట్ తీవ్రతరం అవటం అంటే, ఒక బాధ్యతాయుత మరియు విధినిర్వహక పదవిలో ఉన్నవారు ఎవరైనా బాలలపై సెక్సువల్ అసాల్ట్ కి పాల్పడినప్పుడు అసాల్ట్ మరింత తీవ్రతరమైనది అని అర్థం. కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది, సాయుధ దళాల వ్యక్తులు, నిర్వహణ లేదా ఒక విద్యా సంస్థ/ ఆసుపత్రి ఉద్యోగులు మొదలైనవారు బాధ్యతాయుత మరియు విధినిర్వాహక వ్యక్తుల కేటగిరీలోకి వస్తారు. సామూహిక అత్యాచారం, బాలల మరణానికి కారణమయ్యే నేరం, లేదా బాధితులు 12 ఏళ్లలోపు ఉంటే, అది కూడా ఎగ్రవేటేడ్ అసాల్ట్ గా పరిగణించబడుతుంది.

శిక్షలు:

ఎగ్రవేటేడ్ సెక్సువల్ అసాల్ట్ కు, 5 నుండి 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా.

పెనట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ కు జీవిత ఖైదు మరియు జరిమానా లేదా 20 సంవత్సరాల జైలు శిక్ష లేదా మరణదండన విధించబడుతుంది.

POCSO (పోక్సో) యాక్ట్ 2019లో సవరించబడింది. ఈ సవరణలో బాధిత బాలల యొక్క వయస్సు వారీగా వర్గీకరణ, హెచ్చించబడిన శిక్షలు, మరణదండన మొదలైనవి ప్రవేశపెట్టబడ్డాయి.

F. పోర్నోగ్రాఫిక్ ప్రయోజనాల కోసం పిల్లలను ఉపయోగించడం: ప్రింట్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, టెలివిజన్ ఛానల్, ఇంటర్నెట్ లేదా మరే ఇతర టెక్నాలజీ ద్వారా పిల్లలకి సంబంధించిన అశ్లీల విషయాల తయారీ, ఉత్పత్తి, ప్రసారణ, ప్రచురణ, అందుబాటు మరియు పంపిణీ.

శిక్ష: 3 నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది. పునరావృత నేరస్థుల నేరస్థులకు, శిక్ష ఎక్కువ కాలం ఉంటుంది.

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మొదలైన ఏ రూపంలోనైనా పిల్లల అశ్లీల విషయాలను కలిగి ఉండటం యాక్ట్ ప్రకారం శిక్షార్హమైనది. వాణిజ్య ప్రయోజనాల కోసం అశ్లీల విషయాలను ఉపయోగించడానికి ఉద్దేశించిన వ్యక్తి నేరాన్ని పునరావృతం చేశారా లేదా అనే అంశాలపై ఆధారపడి, శిక్ష 0 నుండి 7 సంవత్సరాల వరకు ఉంటుంది.

G. ఎబెట్‌మెంట్: దీని అర్థం ఎవరినైనా ఒక నేరం చేయడానికి ప్రేరేపించడం. నేరానికి పాల్పడిన వ్యక్తికి వేసే అలాంటి శిక్షయే POCSO (పోక్సో) ఎబెట్‌మెంట్ కింద వేయబడుతుంది.

సాక్ష్యం మరియు నేర దృశ్య రుజువులను భద్రపరచడం
ఒక నేరానికి సంబంధించిన సాక్ష్యాలను భద్రపరచడం అవసరం. వేధింపు జరిగిన ప్రాంతాన్ని పహారా చేయడం మరియు పోలీసులను అప్రమత్తం చేయడం వంటి చర్యలను స్కూల్ అధికారులు వెంటనే చేపట్టాలి. సాక్ష్యాలను పోగొట్టడం అనేది ఒక పెద్ద నేరం.

బాలల గోప్యతా సమాచారాన్ని భద్రపరచడం
బాధిత బాలల గోప్యతా సమాచారాన్ని జాగ్రత్తగా పరిరక్షించాలి. బాలల గోప్యతా సమాచారంలో అతని/ ఆమె పేరు, చిరునామా, ఫోటో, కుటుంబ వివరాలు, స్కూల్, పరిసరాలు మొదలైనవి ఉంటాయి. బాలల గోప్యతా సమాచారాన్ని మీడియాకు అందుబాటులోకి రాకుండా ఉండేలా స్కూల్ అధికారులు నిర్ధారించుకోవాలి. ప్రత్యేక కోర్టు అనుమతి లేకుండా బాలల గోప్యతా సమాచారాన్ని వెల్లడించే ఏ వ్యక్తి అయినా 6 నెలల నుండి 1 సంవత్సరం వరకు జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడవచ్చు.


**POCSO** (పోక్సో) కింద తప్పుడు ఫిర్యాదులు
ఏ వ్యక్తి అయినా, తప్పుడు ఫిర్యాదు చేసినా లేదా ఎవరైనా ఒక వ్యక్తిపై తప్పుడు సమాచారం అందించినా, 6 నెలల వరకు మరియు/ లేదా జరిమానాతో సహా జైలు శిక్ష విధించబడుతుంది. నేరాన్ని నివేదించకపోయినా, తప్పుడు ఫిర్యాదు చేసినా లేదా నేరం గురించి తప్పుడు సమాచారాన్ని అందించే బాలలు ఈ యాక్ట్ ప్రకారం బాధ్యులు కాదు.

## 8. **POCSO** (పోక్సో) ఇ–బాక్స్

MW&CD, భారత ప్రభుత్వం సహకారంతో POCSO (పోక్సో) ఇ–బాక్స్ అనే చిత్రరూపక ఫిర్యాదుల బాక్సుని NCPCR ఏర్పరచారు. ఈ ఇ–బాక్స్ www.ncpcr.gov.in లో లభిస్తుంది. బాలలతో సహా ఎవరైనా చైల్డ్ సెక్సువల్ అసాల్ట్‌కు సంబంధించి నివేదించడానికి ఇ–బాక్సుని ఉపయోగించవచ్చు. ఫిర్యాదు చేయడానికి మీరు టోల్ ఫ్రీ నంబర్:1098 లేదా 9868235077 లేదా 1800115455 డయల్ చేయవచ్చు.

పిల్లలతో సహా ఏ వ్యక్తి అయినా ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ POCSO (పోక్సో) ఇ–బాక్స్ హెల్ప్‌లైన్ నంబరు: 9868235077 లేదా 1800115455 లేదా చైల్డ్ లైన్ హెల్ప్‌లైన్ నంబరు 1098 ని కూడా సంప్రదించవచ్చు.






పోక్సో ఇ–బాక్స్

**POCSO E-BOX**

## 9. నేషనల్ సెక్స్ అఫెండర్స్ రిజిస్ట్రీ– NDSO (జాతీయ లైంగిక అపరాధ రిజిస్ట్రార్‌కార్యాలయం)

సెక్సువల్ నేరస్థులపై జాతీయ డేటాబేస్ అనేది భారతదేశంలోని సెక్సువల్ నేరస్థుల జాతీయ రిజిస్టర్. ఇది 2005 నుండి దోషులుగా నిర్ధారించబడిన సెక్సువల్ నేరస్థుల పూర్తి వివరాలను కలిగి ఉంటుంది, తద్వారా వారిని ట్రాక్ చేయవచ్చు మరియు పర్యవేక్షించవచ్చు. 2018లో NDSO కార్యరూపం దాల్చింది మరియు 4 లక్షలకు పైగా దోషుల వివరాలను కలిగి ఉంది. డేటాబేస్ పోలీసుల వంటి చట్ట అమలు సంస్థలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది కేన సాధారణ ప్రజలకు కాదు. స్కూళ్ళతో సహా వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల ధృవీకరణ కోసం పోలీసులు ఈ డేటాను ఉపయోగిస్తుంటారు.

## 10. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ – NLSA (జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ)

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ – **NLSA** (www.nalsa.gov.in) లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 కింద ఏర్పాటు చేయబడింది.

ఈ యాక్ట్ ప్రకారం, హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితులు, POCSO (పోక్సో) బాధితులు, షెడ్యూల్డ్ కేస్ట్ లేదా షెడ్యూల్డ్ ట్రైబ్ సభ్యులు, మహిళలు, బాలలు, పేదలు మొదలైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించబడుతున్నాయి. లీగల్ సర్వీసెస్ అధికారులు కూడా POCSO (పోక్సో) బాధితులకు పరిహారం అందిస్తారు.

భారత ప్రధాన న్యాయమూర్తి NALSAకి అధ్యక్షత వహిస్తారు. ప్రతి రాష్ట్రంలో స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ – SLSA (రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ)ను ఏర్పాటు చేశారు. ఆయా రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి SLSAకి నేతృత్వం వహిస్తారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ–DLSA (జిల్లా న్యాయ సేవల అథారిటీ) ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయబడింది. ఇది జిల్లా కోర్టు సముదాయంలో ఉంటుంది మరియు దీనికి జిల్లా న్యాయమూర్తి అధ్యక్షత వహిస్తారు. తాలూకా స్థాయిలో తాలూకా న్యాయ సేవల కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. POCSO (పోక్సో) బాధితులకు న్యాయ సేవల అధికారులు కూడా పరిహారం చెల్లిస్తారు. వివాదాల స్నేహపూర్వక పరిష్కారం కోసం వారు ఎప్పటికప్పుడు లోక్ అదాలత్‌లను కూడా నిర్వహిస్తారు.

## 11. కాకా (CACA) సేఫ్టీ వర్క్‌బుక్‌లలో చేర్చబడిన ప్రభుత్వ లోగోలు/విధానాలు/పథకాలు

**REPORT**

**Child labour** - https://pencil.gov.in/Complaints/add

**Child sexual abuse - CSA** - POCSO E - Box https://ncpcr.gov.in/user_complaints.php **Or** call toll free POCSO Helplines 1800115455, 9868235077, Child Helplines 1098

**Food adulteration** - SMS/ WhatsApp at - 9868686868

**National Cyber Crime Reporting** - https://cybercrime.gov.in/

**TRACK**

A missing Child https://trackthemissingchild.gov.in/trackchild/index.php

**ADOPT**

A Child - http://cara.nic.in/

**HELP-LINES**

**The National Disaster Response Force** (NDRF) - 9711077372

**Railway Police** - 1052

**Trangender certification by Ministry of Justice and Empowerment, Govt. of India** - http://transgender.dosje.gov.in/

**NIMHANS for psychosocial support and mental health services to survivors during disasters** - 080–46110007

**NALSA (Free Legal Aid)** - 15100

**National common emergency number** - 112

Drug de-addiction, Ministry of Social Justice and Empowerment Govt. of India 1800-11-0031

బాలలపై జరిగే సెక్సువల్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడే బాలలు

# ప్రాజెక్ట్ కాకా (CACA)

స్కూల్ సేఫ్టీ పాలసీ ప్రకారం బాలల
కోసం ఒక సేఫ్టీ ప్రోగ్రామ్.

## కాకా (**CACA**) సేఫ్టీ వర్క్బుక్స్ (కిండర్ గార్టెన్ నుండి **9**వ తరగతి వరకు)

### వర్క్బుక్స్ శీర్షికలు

- మై బిగినర్స్ సేఫ్టీ వర్క్బుక్
- మై ఫస్ట్ సేఫ్టీ వర్క్బుక్
- మై సెకండ్ సేఫ్టీ వర్క్బుక్
- మై థర్డ్ సేఫ్టీ వర్క్బుక్
- మై ఫోర్త్ సేఫ్టీ వర్క్బుక్
- మై ఫిఫ్త్ సేఫ్టీ వర్క్బుక్
- మై సిక్స్త్ సేఫ్టీ వర్క్బుక్
- మై సెవెన్త్ సేఫ్టీ వర్క్బుక్
- మై ఎయిత్ సేఫ్టీ వర్క్బుక్
- మై నైన్త్ సేఫ్టీ వర్క్బుక్




**Project CACA**
**Address:** EW - 3, Second Floor, Mianwali Nagar, Paschim Vihar, Delhi-110087
**Contact No:-** 011-40074904, 092054 88402, 097173 92050
**E mail:** info@projectcaca.org
**Website:** www.projectcaca.org
@projectcaca | @projectcaca

*End the Stigma, Raise Awareness*

*BLUE-TEL-01*